వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 1 డిసెంబరు, 2023




# ప్రజలంటే బీఆర్ఎస్ నేతలకు చిన్నచూపు...

## ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా కేసీఆర్ వ్యవహరించారు...

## డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో నవంబర్30 వాయిస్ టుడే: ప్రజలంటే బీఆర్ఎస్ నేతలకు చిన్నచూపు చూశారని ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా కేసీఆర్ వ్యవహరించారని,డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో తెలంగాణలో పోలింగ్ ముగిశాక వెలువడిన ఎగ్జిట్ పోల్స్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పారదర్శక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారను. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రోజు నుంచి సంబరాలు చేసుకోవచ్చు. అధికారం శాశ్వతమని కేసీఆర్ నమ్మారని, బీఆర్ఎస్ నేతలది మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు.

ఎగ్జిట్ పోల్స్ తప్పయితే డిసెంబర్ 3న క్షమాపణ చెప్తారా అంటూ బీఆర్ఎస్ నేతలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలంటే బీఆర్ఎస్ నేతలకు చిన్నచూపు అని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా కేసీఆర్ వ్యవహరించారని అన్నారు. కేసీఆర్ మాదిరిగా కాంగ్రెస్ నేతలు నిరంకుశంగా వ్యవహరించబోరని చెప్పారు. కామారెడ్డిలో ఓడిపోతామని తెలిసినప్పుడు కేసీఆర్ నియోజకవర్గం మారతారు. బీఆర్ఎస్ పార్టీకి 25కి మించి ఒక్క సీటు కూడా పెరగదని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏర్పాటు చేయబోయే ప్రభుత్వంలో ప్రజల సమస్యలు చూపించే మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని, ప్రభుత్వ పాలనలో విపక్షాలకు విలువ ఉంటుందని హామీ ఇచ్చారు. పారదర్శక ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందన్నారు.

ఒక్క ఎగ్జిట్ పోల్ కూడా బీఆర్ఎస్‌కు అనుకూలంగా రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డిలో ప్రజలు కేసీఆర్‌ను ఓడించబోతున్నారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని మెచ్చుకున్నారు.

శ్రీకాంతాచారి త్యాగానికి ఎన్నికల తేదీకి ఒక సంబంధం ఉందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడబోతున్నాయని అన్నారు.ప్రాణ త్యాగం చేయడం ద్వారా శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లాడని, శ్రీకాంతాచారికి ఘననివాళి అర్పిస్తున్నామని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి, నిజామాబాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొంకటి శేఖర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 30: శాసనసభ ఎన్నికల భాగంగా చొప్పదండి నియోజకవర్గం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దేశాయి పల్లి లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలం లోని పలు పోలింగ్ స్టేషన్ లలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

## ప్రశాంతంగా జరిగిన ఎన్నికలు

### ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 30: బోయినపల్లి మండలం లోని 23 గ్రామాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా ముగిశాయి.మండలం 23 గ్రామాలలో 79.48 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. దేశాయి పల్లెలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి కొనకటి శేఖర్ ఓటు వేశారు. కొదురుపాకలో రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్, జడ్పిటిసి ఉమా కొండయ్య, సర్పంచ్ జోగినపల్లి శ్యామల దేవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు, తమ ఓటు హక్కు వినియోగించుకోగా, విలాసాగర్ గ్రామంలో ఎంపీపీ వేణుగోపాల్ ,ఉమ్మడి జిల్లా మాజీ డి సి ఏం ఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి లు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.పలు గ్రామాల్లో మొదటిసారి ఓటు హక్కు రావడంతో యువతి యువకులు ఉత్సాహంగా ఓటు వేశారు.వృద్ధులు, మహిళలు, యువకులు,తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కోదురుపాకలో 2073,రామన్నపేట 629,వర్ధవెల్లి 1167,నిలోజిపల్లి 1143,బోయినిపల్లి 2045,వెంకట్రావు పల్లె 857,కోరేం 1248,దుంద్రపల్లి 627,మల్లాపూర్ 669, గుండన్నపల్లి 676, ఓట్లు పొలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాలకల్ గ్రామ ప్రజా ప్రతినిధి దంపతులు




మెదక్ తూప్రాన్ 30 నవంబర్ వాయిస్ టుడే ప్రతినిధి : మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మనోహరాబాద్ మండలంలోని కాల్లకల్ గ్రామంలో నత్తి మల్లేష్ లావణ్య దంపతులు ఇద్దరూ ప్రజాప్రతినిధులు కావడం వారు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రజలలో మంచి పేరు సంపాదించుకోవడం వల్ల వారు రాష్ట్ర స్థాయిలో మంత్రులు ఎమ్మెల్యేలచే గుర్తింపు పొందారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నందు వల్ల ఓటరు నమోదు శాతం పెరిగిందని తెలిపారు.ఓటు హక్కు మన జీవితంలో ఒక భాగం అని ఓటు వేసే ముందు ప్రజలకు మంచి చేసే సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని ప్రజలు అసెంబ్లీ ఎలక్షన్లే కాకుండా , వరుసగా స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని ఎవరైతే సమస్యలు తెలుసుకొని నిరంతరం ప్రజల్లో ఉండే మంచి వ్యక్తిని ప్రజా శ్రేయస్సు కోరుకునే వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 30: శాసనసభ ఎన్నికల్లో ఎన్నికల్లో యువత తమ మొదటిసారి ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు . మొదటిసారి ఓటు హక్కు రావడంతో తమ ఇష్టం ఉన్న నాయకుడిని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.

## బోయినపల్లి లో పోలింగ్ ప్రశాంతం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లినవంబర్30 :అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చొప్పదండి నియోజక వర్గం బోయినపల్లి మండలం లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలం లోని ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.మండలం లో మొత్తం 30273 ఓట్లకు గాను 24061మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, వికలాంగులు, యువత ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న హుజుర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



సూర్యాపేట జిల్లా, హుజుర్ నగర్ (వాయిస్ టుడే ప్రతినిధి ) హుజుర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నియోజకవర్గ పరిధిలోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో వెళ్లి వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు మేము ఓటు హక్కు వినియోగించుకున్నాము మీరు కూడా మీ ఓటు హక్కును వినియోగించుకోండి. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక హక్కే కాదు ఆయుధం కూడా. ప్రతి ఒక్కరూ తమ ఓటును వేయాలి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట : కోదాడ పట్టణంలోని 13వ వార్డు అనంతగిరి రోడ్డులో బూతు నెంబర్ 182 లో ఓటు హక్కు వినియోగించుకున్న నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి దంపతులు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం మన బాధ్యత

### బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్




వాయిస్ టుడే మండల రిపోర్టర్ నవంబర్ 30: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ప్రతీ ఒక్కరి విధి బాధ్యత గా గుర్తించి ఓటు వేయడం చాలా సంతోషం అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్ అన్నారు. నిర్మల్ నియోజక వర్గం సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామం లో ప్రతీ ఒక్క యువత వృద్దులు మహిళలు పెద్ద ఎత్తున అమూల్యమైన వజ్రాయుధం లాంటి ఓటు హక్కును వినియోగించు కోవడం చాలా సంతోషమైన విషయం అన్నారు.ఈ ఓటు ద్వారా ఐదేళ్లు పాటు అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవడం అనేది బాధ్యతాయుతమైన హక్కు అన్నారు. కడ్తాల్ గ్రామం లో ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్య లో పాల్గొని తమ ఓటు ను వినియోగించుకున్నారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కూడా హర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇందులో నాయకులు తలకొక్కుల సత్యం, రాచ అశ్విన్,పుట్టి సుధీర్,శ్యామల సాయిరాం, కందూరి నడ్పి నర్సయ్య, గుర్రం నారాయణ,బర్మా రాములు, బాషెట్టి సాగర్, బోడ గంగారెడ్డి, కిషోర్,రాకేష్,రాజు, ఉన్నారు.

## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత



వాయిస్ టుడే మండల రిపోర్టర్ నవంబర్ 30: భారత రాజ్యాంగ నిబంధన ప్రకారం 18 సంవత్సరాలు నిండిన భారత పౌరులు ఓటు హక్కు వినియోగించుకోవచ్చు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సాధారణ ఎన్నికలలో మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకునే యువత సంఖ్య ఈసారి బాగానే పెరిగింది. అందులో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలోని సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో హై స్కూల్ లో బూత్ నంబర్ 145,146 లో తొలిసారిగా తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా మా మొదటి ఓటు ఉంటుందని రాజకీయాల్లో ఇంతకన్నా మెరుగైన మార్పు రావాలని ఆశిస్తూ ఓటు హక్కు తొలిసారిగా వినియోగించుకున్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఓటు వేసిన వారిలో ముదేళ్ల నివాస్,,చాకలి ప్రశాంత్, చింతల గణేష్, బోగ అఖిల్ తదతరులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



(మహబూబాబాద్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్:30) డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ఆయన సతీమణి డాక్టర్ ప్రమీల నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రంలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని 7 మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న డోర్నకల్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని గత నెల రోజులుగా కంటిమీద కునుకు లేకుండా కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఇదే సహకారం ఎల్లవేళలా అందించాలని తనకి అధిక మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు.

## మెల్లకుంట తండా లో ఓటు హక్కును వినియోగించుకున్న గిరిజన శక్తి సంఘం



కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 30 ( వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : నాగిరెడ్డిపేట్ మండలం మెల్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఓటు మేము అంత భారత పౌరులుగా, మా భాధ్యతగా అని శ్రీనివాస్ నాయక్ రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం, రాజ్యాధికారం నినాదంతో మా వజ్రాయుధమైన ఓటు హక్కును ప్రజాస్వామ్య పద్ధతిలో సక్రమంగా వినియోగించుకున్నాము,అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగోత్ రాజు నాయక్,కొర్ర రాంసింగ్ సురేష్ నాయక్ తదితరులున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ

మునగాల నవంబర్ 30(వాయిస్ టుడే )గురువారం నాడు జరిగిన శాసనసభ ఎన్నికలలో కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవినీతి రహిత పాలను ప్రజల వద్దకు పరిపాలన ప్రోత్సహించి అటువంటి ప్రభుత్వాలని ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు యాపిల్ గుర్తుకి అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించగలరని ఆశీర్వదించగలరని ప్రార్థన.